

## బాధితులను పరామర్శించిన కొమ్మూరి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తండ్రి కామ్రేడ్ శ్రీ మంగళంపల్లి జనార్ధన్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం పరామర్శించారు. అలాగే అగ్ని ప్రమాదానికి గురైన ఎస్ఆర్ బ్రదర్స్ బట్టల షాపు యజమాని తండ్రి లక్ష్మీనారాయణ ఆ బాధను తట్టుకోలేక గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కొమ్మూరి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. కొమ్మూరి వెంట పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, కౌన్సిలర్లు గాదెపాక రామచంద్రం, జక్కుల అనిత వేణుమాధవ్, బొట్ల శ్రీను, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, మోటే శ్రీనివాస్, బృంగి భాస్కర్, గౌలుసుల దుర్గేశ్, పట్టణ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, భూష పర్వతాలు, జనార్ధన్, సంజీవరెడ్డి, ఉల్లెంగుల మధు, ఆజాం, గిరి, కడారి ప్రవీణ్, ఇస్మాయిల్, అర్షద్ రహమాన్, సిద్ధులు ఉన్నారు.





## అధైర్య పడకండి.. అండగా ఉంటా..

- **నష్టం పరిహారం అందేలా కృషి చేస్తా**
- **అగ్నికి ఆహుతైన షాపింగ్ మాల్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా**

**జనగామ, మన చౌరాస్తా :** అధైర్య పడకండి.. నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాదానికి గురైన విజయ, శ్రీ లక్ష్మి షాపింగ్ మాల్స్‌తో పాటు ఎస్ఆర్ బ్రదర్స్ దుకాణాన్ని ఎమ్మెల్యే సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా షాపు యాజమానులను ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితుల పిల్లల చదువుకు నేను సహకారం అందిస్తానని పల్లా హామీ ఇచ్చారు.

### ఎస్ఆర్ బ్రదర్స్ తండ్రి మృతి

ఎస్ఆర్ బ్రదర్స్ బట్టల షాపు యాజమాని తండ్రి స్వర్గం లక్ష్మీనారాయణ (77) జరిగిన విపత్తును తట్టుకోలేక గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్నఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకుని మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి.. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు బండ పద్మ యాదగిరిరెడ్డి, పేర్ని స్వరూప, అనిత, ముస్త్యాల దయాకర్, బీఆర్ఎస్ నేత తిప్పారపు విజయ్ తదితరులు ఉన్నారు.

## రూల్స్ పాటించని మాల్స్‌పై చర్యలు తీసుకోవాలి

- **కాలిపోయిన దుకాణాలకు నష్టపరిహారం చెల్లించాలి**
- **సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో ఫైర్ అనుమతులు లేకుండా కనీస అనుమతులు పాటించని షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బూడిది గోపితో కలిసి కనకారెడ్డి మాట్లాడారు. జనగామ జిల్లా కేంద్రంలో షాపింగ్ మాల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, ఏ ఒక్క షాపింగ్ మాల్ కు ఫైర్ ఫేస్టీ ఉండడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పట్టణంలోని దుకాణాలపై తనిఖీలు చేయాలని కోరారు. అలాగే జనగామ పట్టణంలో అత్యాధునిక ఫైర్ ఇంజన్లు ఐదింటిని తెప్పించి వాటికి సిబ్బందిని ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, నాయకులు పాము శ్రీకాంత్, పోతులూరి కనుకచారి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రాథమిక ప్రచురణ

**జనగామ , మన చౌరాస్తా :** ప్రత్యేక సమగ్ర సవరణ 2025 ప్రాథమిక ప్రచురణను జనగామ, ఘణపూర్ (స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలలోని నిర్దేశిత పోలింగ్ స్టేషన్లలో నేడు అందుబాటులో పెట్టనున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. ప్రారంభంలో ఈ జిల్లాలో 861 పోలింగ్ స్టేషన్లు ఉన్నప్పటికీ, 4 కొత్త పోలింగ్ స్టేషన్లను చేర్చడంతో మొత్తం సంఖ్య 865కి పెరిగిందన్నారు. 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు ఫారం 6 నందు దరఖాస్తు చేసుకోవాలని..ఎపిక్ వివరాలలో ఎలాంటి మార్పులు , ఇతర ఓటరు సంబంధిత సమస్యల కోసం మీ సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో, తాహసిల్దార్ , బీఎల్ వోలను సంప్రదించవచ్చన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా, జనగామ జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు కూడా ప్రాథమిక ప్రచురణ (డ్రాఫ్ట్) ప్రతులను అందజేశామన్నారు. జనగామ జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చురుకైన భాగస్వామ్యం కలిగి ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని ఓటర్ల సంఖ్య (29.10.2024 )నాటికి జనగామ అసెంబ్లీ నియోజకవర్గం పురుషులు 1,20,410, మహిళలు 1,24,424, ఇతరులు 10, సర్వీస్ ఓటర్లు 133 ఉన్నాయి. ఘణపూర్ (స్టేషన్) అసెంబ్లీ నియోజకవర్గం పురుషులు 1,25,987, మహిళలు 1,29,898 , ఇతరులు 3,సర్వీస్ ఓటర్లు 173 ఉన్నారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పురుషులు 1,27,270, మహిళలు 1,29,967 ఇతరులు 13, సర్వీస్ ఓటర్లు 155 ఉన్నారు.

## పెద్దమ్మ గుడికి రూ.లక్ష విరాళం



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీలం మధు ముదిరాజ్ పెద్దమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, ముదిరాజ్ కులస్తులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలాపారు. కార్యక్రమంలో ఇమ్మడి జితేందర్ రెడ్డి, నీల బాపురాజు, నీల మధు, జక్కుల మల్లయ్య, బుర్రి నర్సింహులు, గోనెల మహేందర్, బెజ్జరబోయిన అనిల్ పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812